

ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఉద్యమకారుడు దేశమల్ల ఆంజనేయులు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

# ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దు

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- గులాబీ తీర్థం పుచ్చుకున్న 300 మంది కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల రూరల్, నవంబర్ 20 : ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే కాలె యాదయ్య సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. సోమవారం షాబాద్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 300 మంది తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేశమల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే యాదయ్య, ఎన్నికల ఇన్‌చార్జి కార్తిక్‌రెడ్డి గులాబీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం, సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, వైస్ ఎంపీపీ శివప్రసాద్, మైనార్టీ జిల్లా నాయకుడు అలీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, సింగప్పగూడ సర్పంచ్ రహీమా బేగం, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింహులు, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాదగిరి, యూత్ మండల అధ్యక్షుడు శేఖర్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శేరి శివారెడ్డి, సర్పంచ్‌లు శేరి స్వర్ణలతాదర్శన్, విజయలక్ష్మీనర్సింహులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫయాజ్, నరేందర్, నాయకులు మద్దెల జంగయ్య, పెంటారెడ్డి, వంగ శ్రీధర్‌రెడ్డి, శేరి రాజు, సాయినాథ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సురంగల్‌లో..**

మొయినాబాద్ : మండలంలోని సురంగల్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు సర్పంచ్ గడ్డం లావణ్యాఅంజిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్షత్రం, జడ్పీటీసీ శ్రీకాంత్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనంతరెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న, మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య, సీనియర్ నాయకులు భాస్కరాచారి, యాదగిరియాదవ్, భాస్కర్, యాదగిరిచారి, రాజు, సద్దాం, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన తుంకిమెట్ల కాంగ్రెస్ కార్యకర్తలు

# బీఆర్ఎస్ మరింత బలోపేతం

**ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**

బొంరాస్‌పేట, నవంబర్ 20 : నియోజకవర్గంలో రోజురోజుకూ బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతున్నదని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం బొంరాస్‌పేట మండలంలోని తుంకిమెట్ల గ్రామానికి చెందిన నర్సింహులు, ప్రకాశ్, హరి, మహేశ్, బాబు, తోలు నర్సింహులు, చిన్న అంజయ్య, విష్ణుకుమార్, అనిల్, కృష్ణ, రాజు, ఈశ్వర్, అశోక్, సిద్ధార్థ్, మహేందర్, రవి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే దౌల్తాబాద్ మండలంలోని మాటూరు గ్రామానికి చెం దిన మాజీ సర్పంచ్ రాములు, వెంకటప్ప, మల్లప్ప ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికల జోరు కొనసాగుతున్నదన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్నారని పేర్కొన్నారు. మరింత అబివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై తాము బీఆర్ఎస్‌లో చేరుతున్నామని, కొడంగల్‌లో మరోసారి గులాబీ జెం డా ఎగురడం ఖాయమని వారంతా ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకు లు మోహన్‌రెడ్డి, కరాటేరాజు, నారాయణ రెడ్డి, తిరుపతయ్య పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


# సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

**చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి**



ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఇతర పార్టీల నాయకులు

వికారాబాద్, నవంబర్ 20 : తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. ఈ పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలతో ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారన్నారు. సోమవారం వికారాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఇతర పార్టీల నాయకులు ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అనేక నిధులు తీసుకొచ్చిన ఎమ్మెల్యే ఆనంద్‌ను మరోసారి గెలిపించుకోవాలన్నారు. మరింత అభివృద్ధి కోసం ఆనంద్‌ను ఆశీర్వదించాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, ప్రజల ఆశీర్వాదం ఉండాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ దూకుడు

- బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి..
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న వలసల పర్వం
- సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గులాబీ తీర్థం పుచ్చుకుంటున్న నాయకులు, కార్యకర్తలు

# హ్యాట్రిక్ విజయం ఖాయం

**ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి**



పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 20 : బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం కావడంతో ఇతర పార్టీల నాయకులు అధిక సంఖ్యలో గులాబీ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం పరిగి మండలంలోని తొండపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వార్డు సభ్యులు కుర్వ సాయన్న, పామల నర్సింహులు, పొట్టిగారి శ్రీనివాస్‌రెడ్డితోపాటు వారి అనుచరులు 30 మంది, సయ్యద్‌పల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వీరేందర్‌రెడ్డితోపాటు ఆయన అనుచరులు, పూడూరు మండలంలోని కుత్బుల్లాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు నారాయణ, విజయ్, జంగయ్య, రాజు, శ్రీధర్, జె.నందు, జె.మహిపాల్, ఎం.రాజు, ఎం.వెంకటేశ్, జె.విఠల్, జె.అనిల్‌తోపాటు వారి అనుచరులు 40 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిగిలో నూ బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.సురేందర్, పూడూరు ఎంపీపీ మల్లేశం, సీనియర్ నాయకుడు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ పూడూరు మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, సయ్యద్‌పల్లి సర్పంచ్ కె.వెంకట్‌రాం కృష్ణారెడ్డి, ఎంపీటీసీ యు.రవి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పి.వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..

**ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**



ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

యాచారం, నవంబర్ 20 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు అధిక సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చౌదర్‌పల్లి, తాటిపర్తి, మల్కీజ్‌గూడ, నల్లవెల్లి తదితర గ్రామాలకు చెందిన బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు సోమవారం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రోజురోజుకూ బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతున్నదన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో పట్నంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో చౌదర్‌పల్లికి చెందిన బీజేపీ జిల్లా కన్వీనర్ జుట్టు శ్రీశైలం, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు భద్రమోని రాజు, బీజేపీ యూత్ అధ్యక్షుడు కొంకర వెంకటేశ్, టీడీపీ నాయకులు శ్రీశైలం, యాదయ్య, శేఖర్, ఏర్పుల రమేశ్, మెట్టు రవి, ప్రమీల్‌తో పాటు సుమారు 100మంది కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి భాషా, జడ్పీటీసీ జంగమ్మ, సర్పంచ్ నర్సిరెడ్డి, నాయకులు శశికళ, రాజూనాయక్, యాదయ్య, యాదయ్య గౌడ్, లక్ష్మీపతి, రాములు, షమీం, గణేశ్, రాములు, శంకర్, సుధాకర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దఅంబర్‌పేటలో గులాబీ జోష్**

**పెద్దఅంబర్‌పేట :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దండెం రాంరెడ్డి బీఆర్ఎస్‌లో చేరడంతో పెద్దఅంబర్‌పేటలో గులాబీ పార్టీకి మరింత జోష్ వచ్చిందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. దండెం రాంరెడ్డి అనుచరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు వెయ్యి మందికి పైగా సోమవారం పెద్దఅంబర్‌పేటలోని ఇందిరాగార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, విద్యావతిరెడ్డి, అర్చన, పరశురాంనాయక్, కోటేశ్వర్‌రావు, పార్టీ మహిళా అధ్యక్షురాలు రేణుకాజగన్, సీనియర్ నాయకులు బాలకృష్ణగౌడ్, బలరాం, విజయేందర్‌రెడ్డి, జగన్, బ్రహ్మానందరెడ్డి, నగేశ్, ఎండీ సత్తార్, ఇబ్రహీం, అచ్యుత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.